క్లుప్తంగా

పారిశుద్ధ్య కార్మికులకు రెయిన్ కవర్ల పంపిణీ



పారిశుద్ధ్య కార్మికులకు రెయిన్‌కవర్లు పంపిణీ చేస్తున్న యువకులు

ఆమనగల్లు: పట్టణంలో పారిశుద్ధ్య కార్మికులకు శ్రీదుర్గాభవానీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రెయిన్ కవర్లు పంపిణీ చేశారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పేదలు, పారిశుద్ధ్యకార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీన్ని గమనించిన ఆమనగల్లు శ్రీదుర్గాభవానీ ఉత్సవ కమిటీ సభ్యులు రెయిన్‌కవర్లను పారిశుద్ధ్య కార్మికులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు మామిడిశెట్టి ప్రవీణ్, పాతకోట శ్రీశైలం, టిల్లుయాదవ్, మురళీధర్, మధు, కుమార్‌గౌడ్, సాయి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పార్వతీ పరమేశ్వరుల కల్యాణం



కల్యాణ ఉత్సవంలో భక్తులు

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం చెరువు కట్ట కింద ఉన్న భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో పార్వతీపరమేశ్వరుల కల్యాణ వేడుకలను కనుల పండుగగా ఆదివారం నిర్వహించారు. వీరశైవ లింగాయత్ లింగబలిజ సంఘం సెంట్రల్ కమిటీ సభ్యుడు శెట్టి శివకుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శెట్టి విశ్వనథ్, జిల్లా గౌరవ అధ్యక్షుడు మాయని ఆనంద్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. వర్షాన్ని లెక్కచేయకుండా భక్తులు పెద్ద సంఖ్యలో ఈ వేడుకకు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దినేష్ పాటిల్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నె రాజశేఖర్, జిల్లా అధ్యక్షుడు మిర్యాణం అనిల్, మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రావణి, ప్రధాన కార్యదర్శి విద్యుల్లత, కోశాధికారి అశ్విని, కర్రె ప్రభు, మయిని రమేష్, ఎడ్ల నగేష్, పొగాకు మల్లప్ప, నెల్లి కుమార్, శెట్టి యాదప్ప, సిద్దప్ప, గిరి, మీడియా సెల్ కన్వీనర్ ఎన్ను గోవర్ధన్‌రెడ్డి, ముత్యాల అనిల్, మహేందర్, సంతోష్‌రాజు, కేవీ రమేశ్, బెల్లం రాజు పాల్గొన్నారు.

భవిష్యత్‌లో బీజేపీకి తిరుగులేదు

రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములు



సభ్యత్వ నమోదులో అందెల శ్రీరాములు

తుర్కయంజాల్: భవిష్యత్‌లో బీజేపీకి తిరుగులేదని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములు పేర్కొన్నారు. ఆదివారం తుర్కయంజాల్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో బీజేపీ శక్తిగా ఎదుగుతుందన్నారు. కార్యకర్తలు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని యజ్ఞంలా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కరాడి శ్రీలత అనిల్, సహకార సంఘం వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, నోముల కార్తీక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో తాగునీటి ట్యాంక్



శిథిలావస్థలో ఓహెచ్‌ఆర్‌ఎస్ ట్యాంక్

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న మంచి నీటి ట్యాంక్ శిథిలావస్థకు చేరుకుంది. గత కొన్నేళ్ల కిందట గ్రామంలో మంచి నీటి సరఫరా కోసం ఓహెచ్‌ఆర్ఎస్ ట్యాంక్‌ను లక్షల రూపాయలు ఖర్చు చేసి నిర్మించారు. అయితే ప్రస్తుతం ఈ ట్యాంక్ గత కొన్నేళ్ల నుంచి వృథాగా ఉంటూ, శిథిలావస్థకు చేరుకుంది. ఇది ప్రమాద స్థాయికి చేరుకోకముందే అధికారులు స్పందించి దీనిని కూల్చివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ట్యాంక్‌తో పాఠశాల విద్యార్థులు కూడా సరిపడా గ్రౌండ్ లేక ఇబ్బందులు పడుతున్నారు.

నూతన భవనానికి మోక్షం ఎప్పుడో?

- 60 ఏళ్ల క్రితం నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్రం
- భవనం పైకప్పునకు పగుళ్లు
- వానొస్తే గోడల పగుళ్ల ద్వారా చేరుతున్న నీరు
- ఊడుతున్న భవనం పైపెచ్చులు
- భయాందోళనలో వైద్యులు, రోగులు
- పట్టించుకోని అధికారులు



ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం

యాచారం: ఎడతెరిపి లేని వర్షాలకు సామాన్య జనం ఇబ్బందులు పడుతున్నారు. అక్కడక్కడ ప్రభుత్వ, ప్రైవేటు పాత భవనాలనుంచి వాన నీరు లీక్‌అవుతుండడంతో సమస్యలు తప్పడం లేదు. యాచారం ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో పాత గోడలనుంచి, స్లాబులనుంచి వర్షపు నీరు లీక్ అవ్వడంతో రోగులకు సమస్యలు తప్పడంలేదు. ఏళ్ల కిందట నిర్మించిన ఆస్పత్రి కావడంతో భవనమంతా పూర్తిగా శిథిలావస్థకు చేరింది. ఆస్పత్రిలోని ఆ గది...ఈ గది కాకుండా అన్ని గదులకు పగుళ్లు ఏర్పడి, పైపెచ్చులు ఊడిపోతున్నాయి. భవనం స్లాబ్‌కు పగుళ్లు ఉండడంతో అందులో నుంచి నీరు కారుతుంది. వర్షానికి పగుళ్ల ద్వారా నీళ్లన్ని గదుల్లోకి వస్తున్నాయి. వానవచ్చినప్పుడల్లా ఏ గదిలో పైపెచ్చులు ఊడిపోతాయోనని అటు వైద్యులతో పాటు రోగులు భయాందోళన చెందుతున్నారు. నాగార్జున సాగర్–హైదరాబాద్ రహదారిపై యాచారం మండల కేంద్రంలో 60 ఏళ్ల క్రితం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించారు. ఈ ఆస్పత్రి నిర్మాణంతో అప్పట్లో కందుకూర్, మంచాల, ఇబ్రహీంపట్నం, మాడ్గుల్ మండలాల నుంచి కాకుండా నల్గొండ జిల్లా చింతపల్లి, మర్రిగూడ మండలాల్లోని అనేక గ్రామాల నుంచి రోగులు వచ్చేవారు. ఇక్కడ చికిత్స చేయించుకునే వారు. రోగుల సంఖ్య పెరగడంతో ఈ ఆస్పత్రిని అప్‌గ్రేడ్ చేసి సామాజిక ఆరోగ్య కేంద్రంగా మార్చారు.

శిలాఫలకానికే పరిమితమైన పనులు

ఇక్కడి సామాజిక ఆరోగ్య కేంద్రానికి రోగుల సంఖ్య పెరగడంతో గత కేసీఆర్ సర్కార్ నూతన ఆస్పత్రి భవననిర్మాణానికి సంకల్పించింది. ఆస్పత్రి ఆవరణలోనే గతేడాది ఆగస్టు 23న అప్పటి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు, మంత్రి సబితా రెడ్డి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి నూతన భవన నిర్మాణ పనులకు శిలాఫలకం వేసి శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినంతరం సామాజిక ఆరోగ్య కేంద్రానికి రూ. కోటిన్నర నిధులు మంజూరు చేసింది. కాని ఏడాది గడుస్తున్నా నిర్మాణ పనులు ముందుకు కదలడం లేదు.

ఆదివారం వస్తే ఆస్పత్రికి..

ఆదివారం వస్తే చాలు ఆరోగ్య కేంద్రానికి వైద్యులు సెలవు ప్రకటిస్తారు. కురుస్తున్న వర్షాలతో వైద్యులకు, సిబ్బందికి సెలవులు రద్దు చేస్తున్నట్లు సర్కార్ ప్రకటించినా కూడా ఈ ఆస్పత్రిలో వైద్యుల తీరు మాత్రం మారడం లేదు.



వైద్యుల గదిలో ఊడిపోతున్న పైకప్పు పెచ్చులు



రోగులు జారిపడకుండా నేలపై పరిచిన అట్టాలు

వైద్యులు లేరు



జ్వరంతో ఆస్పత్రికి వచ్చాను. గంటకు పైగా డాక్టర్ కోసం వేచి చూశాను. కాని రాలేదు. సిబ్బంది ద్వారా వైద్యం చేయించుకున్నాను. వివిధ గ్రామాల నుంచి 20 మందికి పైగా రోగులు వచ్చి, తిరిగి వెళ్లి పోయారు. పేరుకే పెద్ద ఆస్పత్రి కాని డాక్టర్లు అందుబాటులో ఉండరు. ఈ విషయంలో ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలి.

– చింతుల్ల జంగయ్య, నస్దిక్‌సింగారం

ప్రతిరోజు అందుబాటులో ఉండాలి



యాచారం మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు 24 గంటల పాటు అందుబాటులో ఉండాలి. అన్ని రకాల సేవలకు వైద్యం అందించాలి. పేరుకే అప్‌గ్రేడ్ అయ్యింది. కాని సేవలు మాత్రం నిల్. నాలుగు రోజుల క్రితం మొండిగౌరెల్లికి చెందిన మా బంధువు ప్రమాదానికి గురై ఆస్పత్రికి చికిత్స నిమిత్తం వస్తే వైద్యులు అందుబాటులో లేకపోవడంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించాం.

– తాండ్ర రవీందర్, బీజేపీ మండల అధ్యక్షుడు

ఆదివారం సెలవు

ఆదివారం వైద్యులకు సెలవు ఉంటుంది. సోమవారం నుంచి శనివారం సాయంత్రం వరకు రోగులకు సేవలు అందిస్తున్నాం. వర్షాలు కురిస్తే భవనం పైపెచ్చులు ఎప్పుడు కూలుతుందోనని భయం వేస్తుంది. అయినప్పటికీ విధులు నిర్వర్తిస్తున్నాం.

–రాజ్యలక్ష్మి, వైద్యాధికారి, యాచారం, సీహెచ్‌సీ

అప్రమత్తంగా ఉండాలి

తహసీల్దార్ ముంతాజ్

కడ్తాల్: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ ముంతాజ్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన పలు కాలనీలను సందర్శించారు. ఆదివారం తెల్లవారు జామున మండల పరిధిలోని సాలార్‌పూర్ గ్రామంలో లతీఫ్ అనే వ్యక్తి ఇల్లు కూలిపోయిందని తెలిపారు. మట్టితో కట్టిన ఇండ్లలో నివసించే వారు జాగ్రత్తగా ఉండాలని, అనుమానం ఉంటే వెంటనే ఖాళీ చేయాలని సూచించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు ప్రవహిస్తున్నాయని, చేపల వేటకు వాగుల వద్దకు వెళ్లొద్దని తెలిపారు. అదే విధంగా యువత రీల్స్ కోసం వాగుల వద్దకు, నిండుకుండల ఉన్న చెరువుల వద్దకు వెళ్లొద్దని, ప్రజలు వాగులు దాటే సాహసం చేయొద్దన్నారు. వర్షాలకు విద్యుత్ స్తంభాలను ముట్టుకోవద్దని, ఎటువంటి ఆపద ఉన్న వెంటనే సంబంధిత రెవెన్యూ, ఇతర అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

నేత్రదానంతో కంటి చూపు

ఆమనగల్లు: నేత్రదానంతో చూపులేనివారికి తెప్పించొచ్చని పలువురు పేర్కొన్నారు. జడ్చర్లకు చెందిన చిన్న విఠలయ్య హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. ఆయన అకాల మరణం చెందడంతో లయన్స్‌క్లబ్ జిల్లా చైర్మన్ మనోహర్, వేముల సురేశ్‌ల సూచనల మేరకు కుటుంబ సభ్యులు నేత్రదానం చేశారు. ఆమనగల్లు లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు, కంటి వైద్యులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో విఠలయ్య నేత్రాలను ఎల్‌వీ ప్రసాద్ ఐ హాస్పిటల్ సిబ్బంది సేకరించారు. నేత్రదానం చేసిన విఠలయ్య కుటుంబ సభ్యులను ఆమనగల్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పసుల లక్ష్మారెడ్డి, పీఆర్‌ఓ పాషాలు అభినందించారు.

మల్లయ్య లేని లోటు పూడ్చలేనిది

- ఏసీపీ రంగస్వామి, సీఐ శివప్రసాద్
- హెడ్‌కానిస్టేబుల్ కుటుంబానికి చేయూత

కడ్తాల్: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేసిన కల్యాణం మల్లయ్య విధి నిర్వహణలో గత నెల 21తేదీన గుండెపోటుకు గురై హఠాన్మరణం చెందారు. ఆదివారం హైదరాబాద్‌లోని జిల్లెలగూడలో నిర్వహించిన సంతాపసభకు, షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామి, సీఐ శివప్రసాద్, ఎస్ఐ వరప్రసాద్‌తో పాటు పోలీస్ సిబ్బంది హాజరయ్యారు. మల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కల్యాణం మల్లయ్య లేని లోటు పూడ్చలేనిదని, ఆయన ఆకస్మిక మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, ఆయన అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం మల్లయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. షాద్‌నగర్ పోలీస్ డివిజన్ తరఫున మల్లయ్య కుటుంబ సభ్యులకు రూ. 3.50 లక్షలు ఆర్థిక సాయం అందజేశారు. మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల నాయకులు హాజరై నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, మాజీ జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్, మాజీ వైస్‌ఎంపీపీ ఆనంద్, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్ మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ లచ్చిరామ్‌నాయక్, సింగిల్‌విండో డైరెక్టర్ లాయక్‌అలీ, జహంగీర్‌అలీ, చందులాల్, జగన్, తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఏసీపీ రంగస్వామి, సీఐ శివప్రసాద్, ఎస్ఐ వరప్రసాద్ పోలీస్ సిబ్బంది

ఆర్థిక సాయం అందజేత

మంచాల: ఇటీవల గుండె పోటుతో మృతి చెందిన కొర్ర రాజు కుంటుంబ సభ్యులకు 2004–2005 పదోతరగతి బ్యాచ్ విద్యార్థులు రూ. లక్ష ఆర్థిక సహాయం అందజేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.. మంచాల మండలం లోయపల్లి గ్రామానికి చెందిన కొర్ర రాజు ఇటీవల గుండె పోటుతో మృతి చెందాడు. మృతుడికి భార్యతో పాటు ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారు. ఆదివారం రాజు చిన్ననాటి స్నేహితులు కుటుంబానికి అండగా నిలవాలనే లక్ష్యంతో సాయం చేశారు. రాజు కుటుంబానికి అండగా నిలుస్తామని మిత్ర బృందం భరోసా ఇచ్చారు.

సభ్యత్వ నమోదును విజయవంతం చేయండి

తుక్కుగూడ: బీజేపీ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని తుక్కుగూడ మున్సిపల్ అధ్యక్షుడు రచ్చ లక్ష్మణ్ అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ కేంద్రంలో బీజేపీ సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి నుంచి మున్సిపాలిటీ వ్యాప్తంగా సభ్యత్వ నమోదు చేపడుతున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ముద్విన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎస్ఎస్‌సీ బ్యాచ్ (2006-2007)

కడ్తాల్: ముద్విన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2006–07 ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు మైసిగండి గ్రామంలోని ఓ కన్వెన్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. 17 సంవత్సరాల తర్వాత విద్యార్థులు ఒక చోట చేరి ఆత్మీయంగా పలకరించుకున్నారు. చిన్న నాటి తీపి గుర్తులను, జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒకరినొకరు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆట పాటలతో హుషారుగా గడిపారు. తాము చదువుకున్న ముద్విన్ పాఠశాల అభివృద్ధికి తోడ్పాటునందించాలని తీర్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో లోకేశ్, చిన్న, ప్రశాంత్, యాదగిరి, రాజీవ్‌గౌడ్, మహేశ్, నర్సింహ, కాటం, సత్యం, కర్ణాకర్, నర్సింహ, గోపాల్, భాస్కర్, బాలు, శోభన్, సృజన, సరిత, ప్రేమలత, రాణి, నాగమణి, మంజుల, లక్ష్మీ, ఝాన్సీ, గురుదేవి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్

తుక్కుగూడ: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మున్సిపాలిటీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతేనే బయటకు రావాలని మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ సూచించారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని పలు గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిబ్బందితో ప్రధాన రోడ్లు, వీధులు వెంబడి నీరు నిల్వకుండా తగు చర్యలు తీసుకున్నామన్నారు. ప్రజలు అవసరం అయితే తప్పా బయటకు రావొద్దని ఆయన సూచించారు. ఇళ్ల పరిసరాల్లో మురుగు నీరు నిల్వకుండా చూసుకోవడం, దోమల వ్యాప్తి చెందకుండా జాగ్రత్త పడాలన్నారు. పాత గోడలు ఉంటే ప్రజలు ప్రమాదం జరగకుండా బయటికి రావాలన్నారు. అత్యవసరం ఉంటే తమ సిబ్బందిని సంప్రదించాలన్నారు.



తుక్కుగూడలో పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న కమిషనర్ వెంకట్రామ్



తలకొండపల్లి: వెల్జాల్‌లో బోనాలతో మహిళలు, భక్తులు

యాచారం: మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో ఆదివారం సాయంత్రం మల్లన్న బోనాలు ఘనంగా నిర్వహించారు. బోనాల ఊరేగింపులో శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. మొగుళ్లవంపు గ్రామంలో పోచమ్మ బోనాలు నిర్వహించారు. ఈ ఉత్సవాలకు మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బీఎస్‌ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లి: వెల్జాల్‌లో ఆదివారం రామాసిపల్లి మైసమ్మ బోనాలను వైభవంగా నిర్వహించారు. బోనం కుండల్లో ఉంచిన నైవేద్యం అమ్మవారికి సమర్పించి ఆశీర్వాదం తీసుకున్నారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురువాలని, ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో గ్రామ ప్రజలందరూ ఉండే విధంగా దీవించాలని అమ్మవారిని వేడుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంటీటీసీ అంబాజీ, విష్ణువర్ధన్, విజయ్, అజీజ్, శేఖర్, భక్తులు పాల్గొన్నారు.



బోనాలతో ఊరేగింపు



ఆమనగల్లు: మేడిగడ్డతండా సమీపంలో అలుగుపారుతున్న కత్వవాగు



కడ్తాల్: పారుతున్న గుర్లకుంట అలుగు

ఎడతెరిపిలేని వాన

నియోజకవర్గంలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆమగనల్లు పట్టణంలో పలు కాలనీలు జలమయమయ్యాయి. హైద్రాబాద్–శ్రీశైలం జాతీయ రహదారిపై పలుచోట్ల భారీగా నీరు చేరింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గట్టు ఇప్పలిపల్లిలో ఆదివారం తెల్లవారు జామున కట్ట కాలువ తెగిపోయి వరద ప్రవహిస్తోంది. మాడ్గులలోని అందుగులలో జోరుగా ప్రవహిస్తున్న వాగును ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు, సీఐ జగదీశ్ సందర్శించారు. కడ్తాల్‌లో గుర్లకుంట చెరువు అలుగు పారడంతో గుర్లకుంట తండా వాసులకు రాకపోకలు నిలిచిపోయాయి.

– సాక్షి, నెట్‌వర్క్



మాడ్గుల: అందుగులలో వాగును పరిశీలిస్తున్న ఏసీపీ రాజు, సీఐ జగదీశ్



ఆమనగల్లు: మేడిగడ్డ వద్ద కత్వవాగు



ఆమనగల్లు: విద్యానగర్‌కాలనీలో రోడ్డుపై చేరిన నీరు



మంచాల: లోయపల్లి ఎస్సీ కాలనీలో చిత్తడిగా మారిన రోడ్డు



ఇబ్రహీంపట్నంలో ముసురు



కడ్తాల్: సాలార్‌పూర్ గ్రామంలో కూలిన ఇల్లు



తలకొండపల్లి: గట్టుఇప్పలపల్లిలో తెగిన కట్ట



కడ్తాల్: బురదమయంగా మక్తమాదారం- పెద్దారెడ్డిచెరువు రహదారి



తలకొండపల్లి: చంద్రధనలో కూలిన ఇంటిని పరిశీలిస్తున్న స్థానికులు



తుర్కయంజాల్: తొర్రూర్‌లో రోడ్డుపై నుంచి ప్రవహిస్తున్న వరద